"ఉజ్వల నువ్వు రెడీ అయ్యావా?" ఇంట్లోకి ఉరుక్కుంటూ వస్తూ అడిగాడు అరవింద్.

ఇంట్లో వున్న ఉజ్వలని చూసి అరవింద్ 'కొరివి దెయ్యాన్ని' చూసినట్లు షాక్ తిన్నాడు. ఎందుకంటే ఆమె బాగా చెమటలు పట్టిన మొహంతో ఇల్లు శుభ్రం చేస్తూ అతనికి కనబడింది కాబట్టి.

"సాయంత్రం ఐదుగంటలకల్లా నిన్ను రెడీగా ఉండమని చెప్పానుగా? మరి ఇదేంటి?" నిలదీస్తూ అడిగాడు అరవింద్.


"ఇల్లు శుభ్రం చేస్తున్నానండీ"

"అది కనబడుతూనే ఉంది, నిన్నే కదా సర్ఫ్ నీళ్ళతో ఇల్లు కడిగావు? మళ్ళీ ఈ రోజు ఎందుకంత శ్రమ తీసుకుంటున్నావు?"

"ఇలా రోజూ ఇల్లు శుభ్రం చేయకపోతే ఏదైనా జబ్బు వస్తుందేమోనని నాకు భయమండి!"

చికెన్ ముక్కను పసిగట్టిన కుక్క దీర్ఘంగా శ్వాస పీల్చినట్లు అరవింద్ శ్వాసపీల్చి, "ఏంటి కిరోసిన్ వాసన వస్తోంది?" అనడిగాడు.

"కిరోసిన్‌తో ఇల్లు కడిగితే కిరోసిన్ వాసన కాక ఫినాయిల్ వాసన వస్తుందేమిటి?"



# అయ్యో పాపం! అరవిందం

జి. తులసీరామ్

ఆమె చేస్తున్న పనికి భర్త తృప్తిపడతాడని సంతోషంతో మెలికలు తిరిగిపోతూ చెప్పింది.

ఆమె చెప్పింది విని అరవింద్ పై ప్రాణాలు పైకే ఎగిరిపోయాయి. ''కిరోసిన్‌తో ఇల్లు కడగటమేంటి విచిత్రంగా? నాకేమైనా కిరోసిన్ ఫ్యాక్టరీ ఉందా? లేక మీ నాన్న నాకు కట్నం క్రింద కిరోసిన్ నిధులేమైనా రాసిచ్చాడా? కిరోసిన్ ఖరీదు ఎంతో నీకు తెలుసా?''

''ఎంత మహా అంటే ఎనిమిది రూపాయిలు?'' తన వల్ల ఎంత వీలైతే మొహాన్ని అన్ని సొట్టలు పెట్టి అంది.

''అవునవును ఎనిమిది రూపాయలే! నేను మైసూరు మహారాజును, నువ్వు మహారాణివి!! నువ్వు కడుగు... ఇంకో రెండు లీటర్లు కిరోసిన్ పోసి ఇంకా బాగా కడుగు! అయినా మీరు కిరోసిన్‌తో ఇల్లు ఎందుకు కడుగుతున్నారో ఇంకా చెప్పనే లేదు''

''కిరోసిన్‌తో ఇల్లు శుభ్రం చేస్తే క్రిమికీటకాలన్నీ మరణిస్తాయి! దాంతో ఏ జబ్బూ రాదు''

''అబ్బో.. ఇలాంటి థియరీలు కూడా ఉంటాయా తల్లీ! నువ్విలా క్రిమికీటకాలు మరణిస్తాయని కిరోసిన్‌తో ఇల్లు కడుగుతావని తెలిస్తే మీనాన్న దగ్గర ఇంకో నాలుగు లక్షలు కట్నం ఎక్కువగా లాగేవాడిని'' బాధపడిపోతూ అన్నాడతను.

''మీకిచ్చిన ఆ లక్ష రూపాయలే ఎక్కువ!'' నవ్వుకుంటూ చెప్పిందామె.

సరే...సరే... తొందరగా స్నానం చేసి రెడీ అవ్వు, సినిమాకెళ్దాం''

ఉజ్జ్వల సరేనని స్నానం చేయడానికి బాత్‌రూమ్‌లోకెళ్ళింది. గంటసేపయినా బయటకు రాలేదు.

''ఉజ్జు తొందరగా కానీ, సినిమాకు టైం అవుతూంది'' అసహనంగా అన్నాడు అరవింద్.

''మిమ్మల్ని ఉజ్జు అని పిలవద్దని ఎన్ని సార్లు చెప్పాను? అలా పిలిస్తే నన్నేదో కుక్కను పిలిచినట్లు నా కనిపిస్తుంది''

''సరే, నువ్వు తొందరగా బయటకు రా''

''ఇదిగో వచ్చేస్తున్నా'' అని బాత్‌రూమ్ తలుపు తీసి బయటకొచ్చింది ఉజ్జ్వల.

అరవింద్‌కి తడిసిన ముంగురులతో చాలా అందంగా కనబడింది. నడుముపై చెయ్యి వేసి దగ్గరకు తీసుకోవాలని ప్రయత్నించాడు. 'ఎలక్ట్రిక్ షాక్' తగిలినట్లు కెవ్వుమని అరిచింది. ఆ అరుపు విని అతడు ఉలిక్కిపడ్డాడు.

''ఎందుకలా ఫైర్ ఇంజన్‌లా కూత పెట్టావ్?'' నిలదీస్తూ అడిగాడు.

''ఆఫీసు నుండి వచ్చి చేతులూ, కాళ్ళు కడుక్కోకుండా నన్నెందుకు ముట్టుకున్నారు?''

''నేనేమన్నా హార్ట్ సర్జన్‌నా? నువ్వేమన్నా నా పేషంట్‌వా? చేతులు కడిగి ముట్టుకోవడానికి''

''బయట నుండి మీరు ఎన్ని క్రిములు పట్టుకొచ్చారో ఎవ్వరికి తెలుసు?''

''ఓ భగవంతుడా! నువ్వు క్రిములనెందుకు సృష్టించావు స్వామి? క్రిములు సృష్టించావు సరే... కానీ ఆ క్రిములకు భయపడే భార్యను నాకెందుకు అంటకట్టావు మహాప్రభు?'' చేతులు పైకిసాచి అన్నాడు.

ఇంతలో ఉజ్జ్వల మళ్ళీ బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది. అతడు 'ఎలుక పిల్లిని తరుముకోవడం' చూస్తున్నట్లు నోరు తెరుచుకొని చూస్తూ నిలబడ్డాడు. కొత్తగా రిలీజ్ అయిన చిరంజీవి సినిమా మొదటిరోజే చూడడానికి స్టూడెంట్స్ థియేటర్ ముందు నిలబడినట్లు అరవింద్ బాత్‌రూమ్ బయట మరో గంటసేపు వేచి ఉండాల్సొచ్చింది. మళ్ళీ ఆమె బాత్‌రూమ్ తలుపు తీసి బయటకొచ్చేటప్పుడు, అరవింద్ 'సింహాన్ని చూసిన జింకలాగా రెండు మీటర్లు వెనుకగా వెళ్ళి నిలబడ్డాడు. పొరపాట్న ఏ కాలో, చేయో తగిలితే ఆమె మళ్ళీ బాత్‌రూమ్‌లోకెళ్ళి ఇంకో గంట స్నానం చేసే ప్రమాదం ఉంది! ఆ తర్వాత తను కూడా స్నానం చేసి రెడీ అయ్యాడు. ఫస్ట్‌షోకి టైం దాటిపోవడంతో ఇద్దరూ కలిసి హోటల్‌లో భోజనం చేసి సెకండ్ షోకి వెళ్దాం అని నిర్ణయించుకున్నారు. అతడు వెళ్ళి బైక్ స్టార్ట్ చేసాడు. ఆమె ఇంటికి తాళం వేసి వెళ్ళిబైక్ ఎక్కింది. ఇద్దరూ కలిసి 'అన్నపూర్ణ' రెస్టారెంట్‌కి వెళ్ళారు.

''ఏమండీ, ఇంటికి తాళం వేసానో లేదో అనుమానంగా ఉంది!'' కుర్చీలో కూర్చుంటూ లోగొంతుకతో చెప్పింది ఉజ్జ్వల.

మంచంపై హాయిగా పడుకోనీకుండా చిత్రహింసలు పెట్టే నల్లిని చూసినట్లు అతడు ఆమెను చూసి ''మళ్ళీ నీ అనుమానాలు మొదలయ్యాయా? నువ్వు ఇంటికి తాళం వేసావు! ఇంక ఆ సంగతి మరచిపో!'' అన్నాడు.

''వేసానంటారా?''

''పోయినసారి మనం సినిమాకెళ్ళినప్పుడు కూడా ఇలానే గ్యాస్ ఆఫ్ చేసానో లేదో గుర్తురావడం లేదు అని చిత్రహింసలు పెట్టావ్! తీరా ఇంటికి వెళ్ళి చూస్తే అంతా సవ్యంగానే ఉంది. నీ వల్ల బంగారంలాంటి సినిమా మధ్యలో వదిలి రావాల్సొచ్చింది''.

''నాకు సందేహంగా ఉందని చెప్పాను. ఇకపై మీ ఇష్టం. ఇంట్లో ఏమైనా పోతే నన్నేమీ అనకూడదు''

''మీ నాన్న నిన్ను కనేముందు కనాలా, వద్దా అని తెగ సందేహపడి కన్నట్లున్నాడు కాబట్టి నీకు అన్నీ సందేహాలే! ఇప్పుడలాంటివేమీ పెట్టుకోకుండా ప్రశాంతంగా తిను''

అరవింద్ అలా అనటంతో ఆమె ఏమీ మాట్లాడలేదు. ఇద్దరూ కలిసి భోజనం చేసి సినిమా థియేటర్‌లోకెళ్ళి కూర్చున్నారు. సినిమా మొదలైన పది నిమిషాల తర్వాత ఆమె మళ్ళీ తన అనుమానం వెలిబుచ్చింది. అతను ఊరుకోమన్నాడు. అరగంట తర్వాత మళ్ళీ అనుమానం వెళ్లబుచ్చింది. అతడు కాస్త ఆలోచించి, ''నీ పర్సులో ఇంటి తాళం చెవి ఉందో లేదో చూడు... తెలిసిపోతుంది'' అన్నాడు.


ఆమె పర్సులో చూసి తాళాలు ఉన్నాయంది.

మరో పది నిమిషాల తర్వాత, '' ఏమండీ నేను తాళం చెవి తీసుకొచ్చాను కానీ తాళం సరిగ్గా వేసానో లేదో అనుమానంగా ఉంది'' అంది.

''అబ్బా... నన్ను ప్రశాంతంగా సినిమా చూడనివ్వవు కదా!''

''నిన్నే కాదు మమ్మల్ని కూడా చూడనివ్వడం లేదు'' వెనుక సీటు నుండి ఎవ్వరో బిగ్గరగా అన్నారు. దాంతో అరవింద్ లేచి థియేటర్ నుండి బయటకొచ్చేసాడు. ఉజ్జ్వల కూడా అతడిని వెంబడించింది.

ఇద్దరూ హడావిడిగా ఇంటికి చేరుకున్నారు. కార్తీక్ ఇంటి తాళాన్ని లాగి చూసి ''చూడు'' ఇంటి



తాళం వేసే వచ్చావు! అనవసరంగా నీ అనుమానాలతో నన్ను చంపుకు తిన్నావు'' అన్నాడు.

''సారీ అండీ'' అమాయకంగా మొహం పెట్టి ఆమె అంది.

''సర్లే..తాళం చెవి ఇటివ్వు''

చల్లటి ఐస్‌నీళ్ళు వంటికి తగిలినట్లు కెవ్వుమని అరిచింది ఆమె.

''ఎందుకలా అరుస్తావ్? ఇప్పుడేమయ్యిందని?''

''థియేటర్‌లో తాళంచెవి ఉందోలేదో అని నా పర్సులో వెతికాను...''

''అవును వెతికావు... అయితే...''

''అప్పుడు తాళంచెవి నా పర్సులో నుండి తీసి మీకు చూపించాను...గుర్తుందా?''

''గుర్తుంది''

''ఆ తర్వాత తాళంచెవి నా పర్సులో పెట్టుకోలేదు. దాన్ని థియేటర్‌లోనే మరచిపోయాను''

***

మరుసటిరోజు సాయంత్రం...

అరవింద్ ఆఫీసు నుండి ఇంటికి ఆలస్యంగా చేరుకున్నాడు. అతడు ఇంటికి చేరుకోగానే పుస్తకాలన్నీ నేలపై చిందరవందరగా పడి ఉండటం, బుక్ షెల్ఫ్ ఖాళీగా ఉండడం గమనించాడు.

''నా పుస్తకాలన్నీ ఏ బఠానీల వాడికో లేక పాత సామాన్ల వాడికో అమ్మేయడానికి ప్లాన్ వేసావా ఏంటి?''

''మీరేమీ కంగారుపడకండి... అవన్నీ నీట్‌గా సర్దిపెట్టటానికే షెల్ఫ్ ఖాళీ చేసాను''

''సరే'' అని అరవింద్ స్నానం చేయడానికి వెళ్ళాడు.

ఉజ్జ్వల పుస్తకాలు సర్దుతూ కూర్చొంది. అతడు స్నానం చేసి వచ్చాడు.

''ఏమండీ ఈ రోజు వంట మీరు చేయండి! ఈ పుస్తకాలు సర్దటానికి నాకు చాలా సమయం పడుతుంది''.

'ఇక తప్పుతుందా!' అని అనుకున్నాడతను మనసులో

''మేడమ్‌గారికి ఏ డిష్ కావాలో సెలవిస్తే మరీ మంచిది''

ఆమె చెప్పింది. అతను వంట చేయడం ప్రారంభించాడు. అతడు వంటపూర్తి చేసేలోపు ఉజ్జ్వల పుస్తకాలు సర్దడం పూర్తి చేసింది.

అతడు తన బుక్‌షెల్ఫ్‌ని చూసి ''చివరికి మహమ్మద్ గజినీలా విజయం సాధించావన్నమాట'' అని సంతోషంగా అన్నాడు. వంటకాలను తెచ్చి డైనింగ్ టేబిల్‌పై పెట్టటానికతను వంట గదిలోకి వెళ్ళాడు. అంతే... 'తబ్...తబ్...తబ్...'' మని పెద్దగా శబ్దాలు వినిపించాయి! ఏమైయిందోనని అతను పరిగెత్తుకుంటూ హాలులోకి వెళ్ళాడు.

తన బుక్‌షెల్ఫ్ చూసుకుంటే అంతా ఖాళీగా ఉంది!!

తన పుస్తకాలన్నీ మళ్ళీ నేలపైకి చేరుకున్నాయి!!!

ప్రక్క గ్రహం నుంచి వచ్చిన ' ఏలియన్' ని చూసినట్లు అతడు ఉజ్జ్వలని చూసి '' ఉజ్జు... నువ్వేం చేస్తున్నావు? పుస్తకాలన్నీ బాగానే సర్దావు కదా! మళ్ళీ ఎందుకు అన్నీ క్రింద పడేసావు? నీకేమైనా పిచ్చి పట్టిందా?''

''ముందు పుస్తకాలంతా సైజు ప్రకారం సర్దానండి. అలా సర్దితే ఏ పుస్తకం ఎక్కడుందో కనుక్కోవడం చాలా కష్టంగా ఉంది! అందుకని షెల్ఫ్ మొత్తం మళ్ళీ ఖాళీ చేసేసాను. ఇప్పుడు ఈ పుస్తకాలన్నీ ఆల్ఫాబెట్ ప్రకారం సర్దాలనుకుంటున్నాను''.

దీర్ఘంగా నిటూర్చుతూ అంది.

''గజనీ దండయాత్ర ఇంకా పూర్తికాలేదన్న మాట! సరేపద భోజనం చేసిన తర్వాత సర్దుకుందాం'' దీనంగా చెప్పాడతను.

''మీరెళ్ళి భోజనం చేయండి, నేను పుస్తకాలు సర్దిన తర్వాత భోజనం చేస్తాను''

తన పని తాను చేసుకుపోతూ చెప్పింది ఉజ్జ్వల.

''నాకో తుపాకీ దొరికితే బాగుణ్ణు''

''ఎందుకు?'' భర్తని కళ్ళు పెద్దవి చేసి చూస్తూ

With Best Compliments From

A S R

A.S.R. TRANSPORT

Fleet Owners & Transport Contractors

S&S Plaza, First Floor, Flat No. 103, Sri Krishna Nagar,
Jubilee Hills Road, Hyderabad - 500 045.
Tel: (O) 040 - 23541205 Fax: 23541875
B.O: Vijayawada. Tel: (0866) 2451499
B.O: Coimbattore. Tel: (0422) 2252674
H.O: 37/120, Behind Indira Gandhi Co-op. Hospital,
Kadavanthra, Ernakulam - 682020
Ph: (0484) 2206920, 2206114. Fax: 2205153

అడిగిందామె.
''మన పెళ్ళి కుదిర్చిన బ్రోకర్ గాడిని పేల్చి పారేయడానికి''
అతను భోజనం చేయడం ముగించి హాలులోకి వచ్చాడు. ఆమె తన పనిలో తాను మునిగి ఉంది.
''నేను కాస్త వాకింగ్‌కి వెళ్ళొస్తాను'' అని అతనామెతో చెప్పి ఇంటినుండి బయటకు నడిచాడు.
అరగంట తర్వాత అతను ఇంటికి తిరిగొచ్చాడు. తన భార్య అదేపని చేస్తూ కనబడింది. షెల్ఫ్ ఖాళీగానే ఉంది. పుస్తకాలన్నీ క్రిందే పడి ఉన్నాయి.
''ఉజ్జూ... ఇంకా నీ పని పూర్తి కాలేదా?''
''లేదండీ...పుస్తకాలను ' ఆల్ఫాబెట్' ప్రకారం సర్దితే ఒకటి చిన్నది దాని ప్రక్కన ఒకటి పెద్దది వస్తూంది. అలాగైతే చూడటానికి బాగోదు. అందుకే షెల్ఫ్ మళ్ళీ ఖాళీ చేసేసాను!''
అతనికి ఆమె చెప్పింది విని జాలేసింది.
ఆమె దగ్గరకు వెళ్ళి ''ఉజ్జూ... ఎందుకింత శ్రమ తీసుకుంటున్నావు?'' అని అప్యాయంగా భుజంపై చేయివేసాడు.
అంతే... ఏదో జరగరాని ఘోరమైన నేరం జరిగినట్లు ''అయ్యో'' అని అరుస్తూ త్రాచుపాములా బుస్సుమని పైకి లేచిందామె.
ఆమె ఎందుకలా అరిచిందో అరవింద్‌కి క్షణం పాటు అర్థంకాలేదు... ''ఏమైంది... ఎందుకలా అరిచావు?'' అని అతడు విస్తుబోయి అడిగాడు.
''మీరు బయటకెళ్ళి వచ్చి నన్నెందుకు ముట్టుకున్నారు?''
''ఏం?''
''మీరు బయటకు వెళ్ళి ఎన్ని క్రిమికీటకాలు పట్టుకొచ్చారో ఎవ్వరికి తెలుసు?''
అని ఆమె 'శత్రుదేశంపై వదిలిన మిసైల్'లా సమాధానం కోసం కూడా ఎదురుచూడకుండా బాత్‌రూమ్‌లోకి తుర్రుమంది.
అది చూసి అరవింద్‌కి నవ్వాలో, ఏడవాలో అర్థంకాలేదు! '' ఓ భగవంతుడా' అని తన జుత్తు తానే పీక్కున్నాడు.

***

మరుసటి రోజు ప్రొద్దున...
''ఉజ్జూ... హెడ్ ఆఫీస్ నుండి ఈ రోజు మా బాస్ వస్తున్నాడు''
''అయితే నన్నొచ్చి హారతి తియ్యమంటారా?''
''హారతి తియ్యనక్కరలేదు గానీ... వారం క్రితం నేను తీసుకొచ్చిన కొత్త చొక్కా ఎక్కడ పెట్టావో చెప్పు''
''దాన్ని ఉతికి ఆరేసానండి''
'నీ జీవితంలో మొట్టమొదటిసారి ఓ మంచి పని చేసావోయ్'' అని మేడపైకెళ్ళి చొక్కా తెచ్చుకోవడానికి సిద్ధపడ్డాడు.
''చొక్కా పైన లేదండీ''
''ఏం?''
''ఉతికిన చొక్కాని ఇస్త్రీ చేయించడానికి తీసుకెళ్తున్నప్పుడు దారిలో క్రింద పడింది...''
''పడితే...?''
''క్రిందపడిన చొక్కాకి ఎక్కడ ఏ క్రిములు అంటుకుంటాయోనని దాన్ని తీసుకొచ్చి నాలుగు స్పూనులు సర్ఫ్, ఏరియల్, ఓ గరిటెడు వీల్ పౌడర్లు వేసి ఓ బకెట్‌లో అరగంట సేపు ఉంచాను''
''ఉంచితే..?''
''ఆ చొక్కా చిరిగిపోయిందండీ!''
''అయిపోయింది...నువ్వు నా కొంప కొల్లేరు చేసావు!'' అని అరవింద్ తన రెండు చేతులూ తలపై పెట్టుకొని కూర్చున్నాడు. కాస్సేపు తర్వాత అతడు తనకున్న చొక్కాలలో మంచిదాన్నొకదాన్ని తొడుక్కొని ఆఫీసుకు బయలుదేరాడు.
''ఏమండీ ఆఫీసు నుండి సాయంత్రం త్వరగా ఇంటికి వచ్చేయండి''
''కొంపతీసి ఈరోజు నాతో కలిసి ఏ శుభ్రం చేసే ప్రోగ్రామో లేక ఏ పుస్తకాలు సర్దే పోగ్రామో పెట్టుకోలేదు కదా?''
''ఈ రోజు ఊరి నుండి మా అమ్మ వస్తూందండి!''
''రానీ మీ అమ్మను... నిన్నూ, ఆమెను కలిపి ఒకేసారి కడిగేస్తాను''
అరవింద్ తన బాధలను అత్తగారి వద్ద చెప్పుకో



## కాదంటే ఔననిలే...

హేమమాలిని ఒక తరానికి డ్రీమ్ గర్ల్. ఆ సౌందర్యానికి ఈరోజుకూ అభిమానులు వున్నారు. కానీ అంతటి ముగ్ధ మనోహర సౌందర్యానికీ తొలిరోజుల్లో తిరస్కారాలు తప్పలేదు. ఆమె నిజానికి శ్రీధర్ కాదలిక్క నేరమిల్లై సినిమాతో తెరకు పరిచయం కావలసి వుంది. కానీ శ్రీధర్ ఆమెను ఫొటోజెనిక్ కాదంటూ తిరస్కరించాడు. ఆ తరువాత తెలుగులోనూ అలాగే జరిగింది. హేమ తేనెమనసులు సినిమా ద్వారా ఇక్కడన్నా పరిచయం కావలసివుంది. కానీ ఇక్కడా ఆదుర్తి పనికిరాదన్నాడు. మరి దర్శకులుగా వాళ్ళిద్దరూ లబ్ధప్రతిష్టులే. కానీ ఆ అందాన్ని పసిగట్టడంలో మాత్రం విఫలమయ్యారు. తొలితరం డ్రీమ్‌గర్ల్ కాంచనమాల విషయంలోనూ అదే జరిగింది. రామబ్రహ్మం దర్శకుడు కాకముందు వేరేవారిదగ్గర ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసే రోజుల్లో కాంచనమాల ఇలాగే వేషం కోసం వస్తే 'ఈ పిల్ల ముఖం బాలేదు. సినిమాలకు నప్పదు' అంటూ తిరస్కరించేశారు. ఆ తరువాత మాలపిల్ల సినిమా తీస్తూ ఏరి కోరి కాంచనమాలను ఎన్నుకున్నప్పుడు ఆవిడ పాత విషయాన్ని ఆయనకు గుర్తుచేసి దెప్పి పొడిచింది. 'ఏదో పొరపాటు జరిగిందిలే. దాన్నే పట్టుకు సాగదియ్యకు. అయినా అప్పుడు ఇంకా చిన్నదానివి. ఇప్పుడు నీ పర్సనాలిటీ, అందం బాగా పెరిగాయి కదా' అని తప్పించుకున్నారు. కాంచనమాల సౌందర్యం ఆరోజుల్లో మగవాళ్ళకు భార్యలను బెదిరించేందుకు కూడా పనికి వచ్చేది. రామబ్రహ్మం భార్య శారద. ఆమె స్ఫురద్రూపి, చాలా అందగత్తె. అయినా భర్త కాంచనమాలతో సన్నిహితంగా వుండటంతో బెంబెలెత్తేది. కానీ రామబ్రహ్మం అవేమీ లెక్కచేసేవారు కాదు. 'నేను దర్శకుడిని. కాంచనమాల నటి. వృత్తిరీత్యా ఒకచోట వుండేవారు సరదాగా మాట్లాడుకుంటే తప్పా? ఎప్పుడూ ముఖం ముడుచుకుని సీరియస్‌గా వుంటే మనం ఎక్కువకాలం బతకం. మనం నవ్వుతూ, పక్కవారిని నవ్విస్తుంటేనే ఎక్కువ కాలం ఆరోగ్యంగా వుంటాం' అనేవారు. అయితే, ఆయన తన భార్య శారదకు సరదాగా ఓ హెచ్చరిక కూడా చేస్తుండేవారు. *"There is a law at life. When one door closes to us, another one opens"* అనేది ఆంగ్ల సామెత. అంటే మన ముఖాన ఒక తలుపు మూతబడితే, మన కోసం ఆ పక్కనే మరో తలుపు తెరుచుకుంటుంది. నువ్వు నన్ను అలక్ష్యం చేస్తే ఏ కాంచనమాలో నన్ను తన్నుకుపోతుంది' అనే వారాయన. ఆ తరువాతి కాలంలో శారద ఆయన్ని ఎన్నడూ అనుమానించలేదు.

వడానికి ఆఫీసు నుండి సాయంత్రం తర్వాగా ఇంటికి చేరుకున్నాడు. అతను ఇంట్లోకి అడుగుపెట్ట గానే జగదాంబ నవ్వుతూ కనబడింది.

''ఏంటి అల్లుడుగారూ... ఎలా ఉన్నారు?'' అన డిగింది నవ్వుతూ.

''ఏమని చెప్పకోను, ఎవ్వరికి చెప్పుకోను అత్త య్యా.... ఇక్కడ నా సీన్ సితార అవుతోందని'' దీనంగా అన్నాడతను.

''ఏమైంది బాబు... ఎందుకలా అంటున్నావు?''

''నా జీతమంతా సర్ఫ్, ఏరియల్, రిన్, లక్స్, లైఫ్‌బాయ్‌లకే సరిపోతూంది అత్తగారు''

'' ఏం? ఎందుకని?''

''నన్నడుగుతారెందుకు? అడగండి మీ ముద్దుల కూతురిని! శుభ్రం చేసి చేసి... ఈ ఇంటి నేల అరిగిపోయింది! సర్ది, సర్ది... నా పుస్తకాలన్నీ చిరిగిపోయాయి... ఉతికి, ఉతికి... నా బట్టలన్నీ పనికి రాకుండా పోయాయి. పైగా ఒక సుఖం లేదు, సంతోషం లేదు! కనీసం ఓ సినిమా కూడా ప్రశాంతంగా చూడనివ్వడం లేదు...అన్నీ అనుమా నాలే... ఓసారి గ్యాస్ ఆఫ్ చేసానో లేదో అని... ఇంకోసారి ఇంటితాళం వేసానో లేదోనని... నా బ్రతుకు నరకమైపోయింది!!!'' అని అరవింద్ '' నన్ను మీరే కాపాడాలి'' అన్నట్లు జగదాంబ కాళ్ళపై పడ్డాడు.

అంతే... ఏదో ఫ్యాక్టరీ నుండి బిగ్గరగా వచ్చే కూత లాంటి శబ్దం అరవింద్ చెవులకు చిల్లులు పెడుతూ వినిపించింది.

క్షణంపాటు అతనికేమైందో అర్థం కాలేదు.

తర్వాత జగదాంబ మాటలు వినిపించాయి, '' ఏమిటే తల్లీ, మీ ఆయనకు నువ్వేమీ నేర్పించినట్లు లేవు!'' బయట నుండి ఎన్ని క్రిమికీటకాలు పట్టుకొ చ్చాడో ఏమిటో...చేతులూ, కాళ్ళు కడుక్కోకుండానే నన్ను ముట్టుకున్నాడు''

ఈ మాటలు విన్న అరవింద్ తలపైకెత్తి చూసాడు... అతనికి బాత్‌రూమ్‌లోకి పరిగెత్తుకె ళ్తున్న జగదాంబ కనబడింది. దాంతో అతను మూర్ఛపోయాడు.

***

రెండు రోజుల తర్వాత...సైకియట్రిస్టు 'తికమక తిరుమలేశం గదిలో...

అరవింద్ తన భార్య గూర్చి పూర్తిగా డాక్టర్‌గా రికి వివరించాడు.

తికమక తిరుమలేశం అతను చెప్పినదంతా ఏమీ మాట్లాడకుండా విన్నాడు.

''.... ఇదీ డాక్టర్ నా పరిస్థితి. మీరుగానీ నన్ను రక్షించకపోతే అతి త్వరలో మీ మెంటల్ హాస్పట ల్‌లో నేను జాయిన్ అవ్వాల్సి ఉంటుంది''.

''యు ఆర్ ఆల్‌వేస్ వెల్‌కమ్''

''డాక్టర్...?!''

''ఓ...సారీ, అలవాట్లో పొరపాటైపోయింది. మీరు చెప్పిందాన్ని బట్టి చూస్తే ఇవన్నీ అబ్సెసి వ్-కంపల్సివ్ డిసార్డర్ లక్షణాలు అని క్లియర్‌గా తెలుస్తూంది''

''అబ్సెసివ్-కంపల్సివ్ డిసార్డరా? అంత పెద్ద వ్యాధా?''

''అన్నీ కరెక్టుగా ఉన్నాయా లేదా అని మళ్ళీ మళ్ళీ చూసుకోవడం, అన్నీ పనులు చాలా నెమ్మ దిగా చేయడం, పరిశుభ్రత అని చెప్పి మళ్ళీ మళ్ళీ శుభ్రం చేయడం, ఒక పని ఎంత కరెక్టుగా చేసినా సందేహించడం లేక అనుమానించడం ఈ వ్యాధి లక్షణాలు''.

''డాక్టర్ ఈ లక్షణాలన్నీ కరెక్టుగా నా భార్యకు న్నాయి! అసలీ వ్యాధి నా భార్యకు ఎందుకొ చ్చిందంటారు? ఆ జగదాంబ పెంపకం మూలంగా నా?''

''జగదాంబ ఎవరు?''

''మా అత్తగారు''

''ఇలాంటి పేర్లు కూడా మనుష్యులకు ఉంటాయా? ఎనిహౌ...పెంపకం మూలంగా కాదు. హెరిడిటీ, జీన్స్ మూలంగా తల్లి ద్వారా కూతురికి ఈ వ్యాధి వచ్చింది''

''అంటే...''

''నీ భార్య ద్వారా నీ కూతురుకో, కొడుకుకో రావడం లాంటిదన్నమాట''.

అది విని అరవింద్ గుండె ఆగిపోయినంత పనై ంది. ''నా భార్య ఇదివరకే నా రక్తాన్నంతా పీల్చే సింది! దానికి నా కూతురో, కొడుకో తోడైతే మిగిలి ఉన్న నా ఎముకలను కూడా నమిలేస్తారు''

''ఈ తికమక తిరుమలేశం బ్రతికున్నంత వరకు మీకా గతి పట్టనివ్వడు. నేను రాసిచ్చే మందులు వాడండి. తగ్గిపోతుంది'' అని ఆయన మందులు రాసిచ్చాడు.

అరవింద్ ఆయన రాసిన మందుల చీటీ తీసు కొని వంద రూపాయలు ఫీజు ఇచ్చాడు.

''పిల్లలు పుట్టకముందే నా భార్యకు నయమై పోతే వాళ్ళకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందా డాక్టర్?''

''ఉంది కానీ భయపడాల్సిన అవసరం లేదు. ఎంత త్వరగా ట్రీట్‌మెంట్ మొదలు పెడితే అంత మంచిది''

''ఓ.కె.డాక్టర్! నేను ఉంటాను'' అని అరవింద్ అక్కడి నుండి బయలుదేరడానికి సిద్ధపడ్డాడు.

''ఒక్క నిమిషం! మీకు మందుల చీటీ ఇచ్చా నా?''

''ఆ ఇచ్చారు! ఓ.కె. బై'' అని అతడు ముందుక డుగేసాడు.

''మరి నా ఫీజు''

''ఫీజా? ఇప్పుడే వంద రూపాయలు ఇచ్చా నుగా డాక్టర్!''

తికమక తిరుమలేశం తన టేబిల్ డ్రాయర్ తీసి వంద రూపాయలు ఉన్నాయో లేదోచూసుకు న్నాడు.

''డాక్టర్ నాకో చిన్న అనుమానం...''

''ప్లీజ్ అడగండి''

''కొంప తీసి మీకుగానీ ఆ కంపెల్సివ్- ఒబసివ్ డిసార్డర్ లేదుకదా?''

''భలే కనిపెట్టావే! గత ఇరవై ఏళ్ళుగా నీకు వ్రాసిచ్చిన మందులు నేనూ తింటూనే ఉన్నాను!! కానీ ఏమీ లాభం లేకపోయింది!!!''

అరవింద్ తలపై పిడుగు పడినట్టయింది. కత్తివే టుకు రక్తం చుక్క లేనట్లు అతని మొహమంతా తెల్లగా పాలిపోయింది. చివరికి తన శక్తినంతా కూడగట్టుకొని ఇలా అన్నాడు, ''ఓరి నీచుడా! ఈ ముక్క ఫీజు తీసుకున్న తర్వాత చెబుతున్నావా?''

